# ఆంటిగ్వా మరియు బార్బుడా కు ప్రత్యేక కార్యదర్శి (AMS) పర్యటన

జులై 27, 2015

విదేశాంగ శాఖ లో కార్యదర్శి శ్రీ ఆర్. స్వామినాథన్ 24-25 జులై ల మధ్య ఆంటిగ్వా మరియు బార్బుడా లో పర్యటించారు. ఈ పర్యటనలో, ఆయన ఆంటిగ్వా మరియు బార్బుడా ప్రధాన మంత్రి గౌ. గస్టోన్ బ్రౌనే న□ వెళ్ళి కలిశారు మరియు విదేశాంగ మంత్రి శ్రీ చార్లెస్ హెన్రి ఫెర్నాండెజ్ తో మరియు ఆరోగ్య మంత్రి శ్రీ మొల్విన్ జోసెఫ్ తో సమావేశమయ్యారు. ఆయన ఇంకా యాక్టింగ్ పెర్మనెంట్ సెక్రెటరీ మిస్ వాలిక్ గోమ్స్ తో సమావేశమయ్యారు. వారితో ఆయన పెట్టుబడులు, సంప్రదాయ వైద్యం, సాంకేతిక సహకార మార్పిడి, CARRICOM, CELAC మరియు UNSC సంస్కరణల వంటి అంశాలతో కూడిన ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు బహుప్రాంతీయ విషయాలు చర్చించారు.

శ్రీ ఆర్. స్వామినాథన్ ఆ పై అమెరికన్ యూనివర్సిటి ఆఫ్ ఆంటిగ్వా లో మనిపాల్ యూనివర్సిటి ఆఫ్ ఇండియా వారు నడుపుతున్న మెడిసిన్ కాలేజీ న□ సందర్శించి దాని అధ్యక్షునితో, ఉపాధ్యక్షునితో మరియు అధ్యాపకులతో ముఖాముఖీ జరిపారు.

న్యూ ఢిల్లీ

జులై 27, 2015